# ఉద్యాననగరిలో 'కథావన'!

**బెంగళూరు(హెబ్బాళ, శివాజీనగర), న్యూస్‌టుడే:** విద్యార్థులకు పాఠాలను కథల మాదిరి బోధిస్తే చక్కని ప్రయోజనం ఉంటుందని ఉత్తమ అభ్యాసకుడే ఉత్తమ అధ్యాపకుడు కాగలరని ఇందుకు భాషా పరిజ్ఞానం మొదలుకొని కథా సంకలనం, ఉపన్యాసం వంటి విభిన్న అంశాలపై పరిజ్ఞానం ఉండి తీరాలని కథావనానికి హాజరైన బోధన నిపుణులు అభిప్రాయపడ్డారు. దీనికి ఉదాహరణగా రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన హోమ్ కమింగ్, లంకేష్ రచించిన ముట్టిసికొండవను పేర్కొన్నారు. అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న కథావన-మక్కళ సాహిత్యోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ, పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు నిర్వహించిన కార్యక్రమంలో కథలపై అవగాహన పెంచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర సంచాలకులు ఎస్.వి.మంజునాథ్, వర్సిటీ రిజిస్ట్రార్ గిరిధర్, ఇదే వర్సిటీ అధ్యాపకులు డా.శైలజామీనన్, ఆకాశవాణి మైసూరు ప్రతినిధి ఆనంద్ పాటిల్, డా.నరేంద్ర రాయ్ డేర్లా తదితరులు పాల్గొన్నారు.




ఉపన్యసిస్తున్న బోధన నిపుణుడు, కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు